# 27న శాసనమండలి ఉప ఎన్నిక పోలింగ్

## ఉదయం 8గంటల నుండి సాయంత్రం4 గంటల వరకు

### జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన



**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

వరంగల్- ఖమ్మం- నల్గొండ శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గంలో ఓటర్లయిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఈనెల 27న ప్రత్యేక క్యాజువల్ లీవ్. ఓటు హక్కు ఉన్న ప్రైవేటు యాజమాన్యాలు, వ్యాపార,వాణిజ్య పారిశ్రామిక సంస్థల్లో పని చేసే పట్టభద్రులు ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఆయా యాజమాన్యాలు వెసులుబాటు కల్పించాలి- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన. ఈ నెల 27న ఉదయం 8 గంనుండి సాయంత్రం 4 గంటల వరకు వరంగల్- ఖమ్మం - నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నిక పోలింగ్. వరంగల్- ఖమ్మం- నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉపఎన్నిక నియోజకవర్గంలో ఓటు హక్కు ఉన్న కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఈ నెల 27న శాసనమండలి ఉపఎన్నికకు జరిగే పోలింగ్ లో ఓటు హక్కు వినియోగించుకునేందుకుగాను స్పెషల్ క్యాజువల్ లీవ్ మంజూరు చేస్తూ కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసిందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, వరంగల్- ఖమ్మం- నల్గొండ శాసనమండలి పట్టబద్రుల ఉప ఎన్నికల రిటర్నింగ్ అధికారి దాసరి చందన ఒక ప్రకటనలో తెలిపారు. ఇదే నియోజకవర్గ పరిధిలో ఓటరు గా ఉండి ప్రైవేటు యాజమా న్యాలు, వాణిజ్య సంస్థలు పారిశ్రామిక సంస్థలలో పని చేసే ఓటర్లు వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకు గాను యాజమాన్యాలు ఆరోజు వారి ఉద్యోగులకు విధులకు ఆలస్యంగా వచ్చేందుకు అనుమతి ఇవ్వటం కానీ, లేదా వారు పని చేసే షిఫ్ట్ లను సవరించడం లేదా పనివేళల్లో వెసులుబాటు కల్పించడం ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవకాశం కల్పించాలని ఆదేశించినట్లు ఆమె తెలిపారు. వరంగల్ -ఖమ్మం- నల్గొండ పట్టభద్రుల ఉప ఎన్నిక ఈ నెల 27న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించడం జరుగుతున్నదని , ఓటర్లందరూ వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యాలు, వ్యాపార, వాణిజ్య సంస్థలు, పారిశ్రమక సంస్థలు వారి ఉద్యోగులకు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ కోరారు.


నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
శనివారం 25, మే 2024 పేజీలు - 8


## పందిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# అన్నప్రసాద వితరణ

మునగాల, మేజర్‌న్యూస్ : మండలం ముకుందా పురం గ్రామం లోని ఇందిరా అనాథ వృద్ధాశ్రమం లో శుక్రవారం నాడు హైద్రాబాద్ వాస్తవ్యులు సేకు మరళీకృష్ణ లక్మి సునంద దంపతుల వివాహ వార్షికోత్సవ సందిర్భంగా వారు పందిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆశ్రమ నిర్యాహకులు నాగిరెడ్డి విజయమ్మ మాట్లాడుతూ పెళ్లి రోజు సందర్భంగా అన్న ప్రసాదం అందించిన మరళీ కృష్ణ లక్మి సునంద లకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పందిరి ఫౌండేషన్ చైర్మన్ పందిరి నాగిరెడ్డి, సెక్రెటరీ ఇమ్మడి సతీష్ బాబు,గౌరవ సలహాదారులు యస్ రావు,ఫౌండేషన్ సభ్యులు శ్రీపాల్ రెడ్డి, వెంపటి ప్రసాద్,ఆశ్రమ సిబ్బంది భవ్య పలుపురు పాల్గొన్నారు.

# ఎస్సీ గురుకుల ఇంటర్ ప్రథమ సంవత్సరం ప్రవేశం కోసం దరకాస్తు

## అరుణ కుమారి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : ఉమ్మడి నల్లగొండ జిల్లాలో గల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం MPC. Bipc CEC. HEC, ఒకేషనల్ )కోర్సులలో మిగిలిపోయిన సీట్ల భర్తీకి ఈనెల 24 నుండి 31 వరకు ఆన్‌లైన్‌లో 100/- చెల్లించి దరఖాస్తు చేసుకోవాల్సిందిగా నల్లగొండ రీజనల్ కోఆర్డినేటర్ హెచ్ అరుణ కుమారి ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత వెబ్‌సైట్ https: //www. tswreis.ac.in

# ఎన్నికల నిబంధనలు పాటించాలి

### జిల్లా ఎస్పీ చందన దీప్తి



**ంనల్గొండ జిల్లా బ్యూరో**

వరంగల్ - ఖమ్మం -నల్లగొండ శాసన మండలి పట్టభద్రుల ఉప ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహిం చుటకొనుటకు ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలని, పోలింగ్ ముందు 48 గంటలు తేది 25-05-2024 సాయంత్రం 4 గంటల నుండి తేది 27-05-2024 పోలింగ్ ముగిసే వరకు సైలెంట్ పీరియడ్ ఉంటుందని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు. సైలెన్స్ పీరియడ్‌లో యం.ఎల్.సి ఎన్నికలకు సంబందించిన సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు. జిల్లాలో 144 సెక్షన్ అమలు లో ఉంటుందని, ఎవ్వరూ 5 గురి కంటే ఎక్కువ గుంపులుగా ఉండ కూడదని అన్నారు. ఎన్నికల సమయం దగ్గర పడుతున్నా నేపథ్యంలో ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే నగదు, మద్యం,ఇతర వస్తువుల రవాణా పై మరింత పకడ్బందీగా తనిఖీలు నిర్వహిస్తున్నామని ఎవరైన ఓటర్లను ఆకర్షించేందుకు ఉచిత పంపిణీలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘన పిర్యాదులు సి.విజిల్ ఆప్ ద్వారా పిర్యాదు చేయగలరని అన్నారు. పోలింగ్‌కు 48 గంటల ముందు నుండే ప్రతీ ఒక్కరు ఎన్నికల నిబంధనలు పాటించాలని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు సమావేశాలు, ఇంటింటా ప్రచారం లాంటివి చేయవద్దని అన్నారు.వేరే నియోజకవర్గం నుండి ప్రచారానికి వచ్చిన వాళ్లు స్థానికంగా ఏవ్వరూ ఉండకూడద్దని, లాడ్జిలు, గెస్ట్ హౌస్‌లు, హొటళ్లలో బస చేస్తున్న ఇతర ప్రాంతాల వారు, రాజకీయ పార్టీల వారు తేది 25-05-2024 సాయంత్రం 4 గంటల లోపు ఖాళీ చేసి వెళ్లిపోవాలని అన్నారు.అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటు హక్కు లేని వ్యక్తులు బసచేయడానికి వస్తే వారి గురించి సంబంధిత పోలీసులకు తెలియజేయాలి. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున, పై నిబంధనలను ఏ పార్టీవారయిన, ఏ వ్యక్తులయిన ఉల్లంఘించిన ఎన్నికల ప్రవర్తన నియమావళి చట్ట ప్రకారం వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

## జనావాసాల మధ్య ఉన్న

# మద్యం షాపులను ఊరి చివరికి మార్చే నిబంధనలు అమలు కావా....?

- మునుగోడులో తీవ్రంగా వేదిస్తున్న బీర్ల కొరత....?
- వచ్చిన సరుకు బ్లాక్ లో విక్రయిస్తున్నట్లు ఆరోపణలు.....?
- రోడ్డుకు ఇరువైపుల వైన్ షాపులతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు వాహనదారులు
- సాయంత్రం వేళ భయపడుతున్న మహిళలు వాహనదారులు







మునుగోడు, మేజర్‌న్యూస్ : జనావాసాల మధ్య ఉన్న మద్యం షాపులను ఊరి చివరికి మార్చే నిబంధనలు అమలు కావా అని మునుగోడు మండల వాసులు ప్రభు త్వాన్ని ప్రశ్నిస్తున్నారు. మండల కేంద్రంలో నిత్యం రద్దీగా ఉండే చిట్యాల రోడ్‌కు ఇరువైపుల రెండు వైన్ షాపులు ఉండటం వలన సాయంత్రం అయిందంటే మహిళలు, ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. మండల కేంద్రంలో మొత్తం నాలుగు వైన్స్ షాపులకు ప్రభుత్వ అనుమతులు ఉండగా ఒకటి నల్గొండ రోడ్‌కు, మరొకటి చౌటుప్పల్ రోడ్‌కు ఉన్నాయి. కానీ మిగతా రెండు వైన్స్ షాపులు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాకు కూత వేటు దూరంలో ఉన్నాయి.రెండు వైన్స్ షాపులు మండల కేంద్రం నడి బోడ్డున ఉండటం


మిగతా 2లో

# ఏనుగుల రాకేష్ రెడ్డిని గెలిపించాలి

## - బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దొంగరి యుగంధర్



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : నల్గొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దొంగరి యుగేందర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పాత్రికేయులతో మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న ప్రశ్నించే గొంతుక కాదని బెదిరించే గొంతుక అని విమర్శించారు. ఛాయి తాగే పైసలు నాకు పంపండి అని అడిగిన మల్లన్న న్యూస్ ఛానల్ పేరుతో బెదిరింపులకు పాల్పడి కోట్లకి పడగలెత్తాడని విమర్శించారు. తెలంగాణ ప్రగతి కేసీఆర్‌తోనే సాధ్యపడిందని, ఐదు నెలలు గడిచిన నేటి వరకు రూ.4000 పింఛన్లు, రెండు లక్షలు ఉద్యోగాలు ఏమయ్యాని ప్రశ్నించారు. విజ్ఞానవంతుడు ఏనుగుల రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యంత మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. గడిచిన పది సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రంలో ప్రజలందరికీ రైతుబంధు, రైతుభీమా, కెసిఆర్ కిట్టు, కళ్యాణ లక్ష్మి, ఆసరా పింఛన్లు ఎన్నో అభివృద్ధి పనులు చేసిన ఘనత బిఆర్ఎస్ దే అన్నారు.

***చింతపల్లి :*** ప్రశ్నించే గొంతుక బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి అని



బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి అన్నారు. ఈ నెల 27న జరుగనున్న ఎమ్మెల్సీ పట్టభద్రుల ఉప ఎన్నికలో వరంగల్ - నల్లగొండ - ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి విజయాన్ని కాంక్షిస్తూ దేవరకొండ నియోజకవర్గం లో నిర్వహించిన పట్టభద్రుల సన్నహాక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా చట్టసభల్లో ప్రశ్నించే గొంతుకగా నిలిచేందుకు ఉన్నత విద్యావంతుడు, సమస్యలపై పోరాడేతత్వం ఉన్న బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలన్నారు. ఇన్నేళ్ళుగా ప్రశ్నించే గొంతుక అన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న మోసగించే గొంతుకగా మారాడని ఆయన అన్నారు. ఓ యూట్యూబ్ ఛానల్ ముసుగులో బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడ్డ మల్లన్న బాగోతం ఒక్కోక్కటిగా బయట పడుతున్నాయన్నారు. ఈ ఎన్నికల్లో ఆయనకు డిపాజిట్ దక్కడం కష్టమే అన్నారు.ఈ ఎన్నికల్లో అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి అత్యధిక మెజార్టీ ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# మద్యం షాపులను ఊరి చివరికి మార్చే నిబంధనలు అమలు కావా....?

(మొదటిపేజీ తరువాయి)

వలన సాయంత్రం వేళ పోవడానికి వీలులేకుండా ఉంటుందని వాహదారులు అవేదన వ్యక్తం చేస్తున్నారు.ఒకవైపు వైన్ షాపులకు వచ్చే సరుకు దిగుమతి పేరుతో వాహనాల ఉండడం, మరోవైపు వైన్ షాపుల ముందు వాహనాలు పార్కింగ్ చేయడం వలన తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని పలువురు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో మండల వాసులు ఎవరికి చెప్పుకోవాలో దిక్కుతోచని పరిస్థితిలో పడి అసహనం వ్యక్తం చేస్తున్నారు.జనావాసాల మధ్యన ఉన్నా వైన్స్ షాపులను ఊరి చివరికి మార్చాలని ఇప్పటికే పలువురు నాయకులు,ప్రజా సంఘాల నాయకులు ఎక్సైజ్ శాఖకు విన్నవించిన పట్టించుకోవడంలేదని మండల వాసులు నుండి తీవ్రంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఎన్నిసార్లు ఎక్సైజ్ శాఖకు వినతి పత్రం సమర్పించిన బూడిదలో పోసిన పన్నీరు అయిందని విమర్శలు వస్తున్నాయి.మండల కేంద్రంలో నడి బోడ్డున వైన్స్ షాపు వలన కొంత మంది ఆకతాయిలు మద్యం తాగి ఊగిసలడుతూ దారిలో వెళుతున్న మహిళలకు వాహనదారులకు ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొంత మందిని ఇబ్బందులకు గురిచేస్తున్నారని కూడా తీవ్ర విమర్శలు వస్తున్నాయి. గ్రామాలలో బెల్ట్ షాపు లేకుండా బెండు తీసిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మండల కేంద్రం నడి బొడ్డునా ఉన్న వైన్ షాపులపై చొరవ తీసుకొని ఊరి చివరకు మార్చాలని పలువురు కోరుతున్నారు. ఎండాకాలం దృష్ట్యా మండల కేంద్రంలో బీర్లా కొరత తీవ్రంగా వెదిస్తుందని కొంత మంది నుండి ఫిర్యాదుల వస్తున్నాయి.ఇదే అదునుగా భావించిన వైన్ షాపు యజమానులు వచ్చిన సరుకును వెంటనే బ్లాకులో విక్రయిస్తున్నట్లు మండల వాసుల నుండి ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.ప్రతి రోజూ మండల కేంద్రానికి బెవేరేజేస్ డిపో నుండి మందు,బిర్లకు సంబందించి లోడ్ మండలానికి వస్తుందని చెబుతున్నారు. కానీ వచ్చిన వెంటనే బీర్లు లేవు ఐపోయాయి వైన్ షాప్ నిర్వాహకులు చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వైన్ షాపు లో దొరకని బీర్లు బయట ఒక బీరు రూ.250 రూపాయలకు విక్రయించడం గమనార్హం.దీంతో బీరు ప్రియులు ఆగ్రహంతో ఊగిపోతున్నట్లు తెలుస్తుంది.ఇకనైనా అధికారులు జనావాసాల మధ్యన మద్యం షాపులను ఊరి చివరకు మార్చాలని మరియు కృత్రిమ కొరత సృష్టిస్తున్న వైన్ షాప్ యజమానులపై చర్య తీసుకోవాలని మందుబాబులు కోరుతున్నారు. అలాగే మండలానికి ఎక్కువ మొత్తంలో బీర్లు వచ్చేలా చర్యలు తీసుకోవాలని మండల వాసులు అధికారులను వేడుకుంటున్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

## – మండల వ్యవసాయ అధికారి కృష్ణ సందీప్



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : వానాకాలం సీజన్ ప్రారంభమవనున్న తరుణంలో ఎరువుల దుకాణాల యజమానులు గ్రామాలలో నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి కృష్ణ సందీప్ అన్నారు. మండల పరిధిలోని నూర్జహన్ పేట, మాచారం గ్రామాలలో రైతులకు శుక్రవారం అవగాహన సదస్సులో రైతులకు పలు సూచనలు చేశారు. రైతులు విత్తనాలు కొనే ముందు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. పత్తి విత్తనాలు విడిగా అమ్మితే కొనకూడదని, ప్యాకెట్‌లో ఉన్న విత్తనాలు మాత్రమే కొనుగోలు చేయాలని, సంబందిత బిల్ తీసుకోవాలని తెలిపారు. తీసుకున్న బిల్ మీద విత్తనం కంపెనీ పేరు, విత్తన రకం, బ్యాచ్ నెంబర్, లాట్ నెంబర్, రేట్ ఉండాలన్నారు. విత్తన ప్యాకెట్ మీద తయారైన తేది, ముగిసే తేది చూస్కోవాలన్నారు. పక్క జిల్లా, లేదా పక్క రాష్ట్రం నుండి విత్తనాలు తీసుకొచ్చి ఎవరైనా నకిలీ విత్తనాలు, లూస్ విత్తనాలు అమ్మితె తమకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు మనోజ్, కారింగుల గోపి, సుష్మాస్వరాజ్, సంధ్య, రేణుక రైతులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో 3 బంగారు పతకాల విజేత

## అంబోజు అనిల్ కుమార్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : హైదరాబాద్ గచ్చిబౌలిలోని స్టేడియంలో 22 నుంచి 23 వరకు జరిగిన మొదటి పాన్ ఇండియా మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ -2024 లో అంబోజు అనిల్ కుమార్ హెడ్ కానిస్టేబుల్ 45 సంవత్సరాల విభాగంలో మూడు బంగారు పతకాలు సాధించడం జరిగింది అందులో 400 మీటర్లు,800 మీటర్లు 3,000 మీటర్ల పరుగు పందెంలో బంగారు పతకాలను విజేతగా సాధించడం జరిగింది. త్వరలోనే ఆస్ట్రేలియాలో జరిగే అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది గతలో సౌత్ కొరియా ,థాయిలాండ్ దేశాలలో జరిగిన అంతర్జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని అక్కడ కూడా విజేతగా నిలవడం జరిగింది త్వరలో జరగబోయే అంతర్జాతీయ పోటీలకు ఎంపిక కావడం పట్ల సంతృప్తిని వ్యక్తం చేయడం జరిగింది.

### కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# రామచంద్ర యాదవ్‌కు మెమోంటో బహూకరణ

## వైఎంసిఏ. ఆదర్శనగర్‌లో సమ్మర్ క్యాంప్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం కురుమ పెల్లి గ్రామానికి చెందిన వివేకానంద సేవా సంఘం మండల కన్వీనర్ ,రాష్ట్ర ఆర్గనైజర్ హైదరాబాదు వైఎంసిఏ సమ్మర్ క్యాంప్ ఆదర్శనగర్‌లో కోమటిరెడ్డి ప్రతిక్ ఫౌండేషన్ వారి టోర్నమెంట్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి పుట్టినరోజు కార్యక్రమంలో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా వారాల పెద్ద. రామచంద్ర యాదవ్‌కు శాలువా కప్పి మేమెంటు బహుకరించారు. మంత్రి వెంకటరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. గత కొన్ని సంవత్సరాలు చేస్తున్న సేవలను గుర్తించి స్వర్గీయ పాల్వాయి గోవర్ధన్ రెడ్డి మంత్రిగారు ఉన్నప్పటి నుంచి ఇప్పటివరకు ఆయన సేవలు చేస్తూనే ఉన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. వైఎంసిఏ ఆదర్శనగర్ లో సమ్మర్ క్యాంప్ విలియమ్స్ సార్ ఆధ్వర్యంలో పలువురు కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు ,ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. వచ్చిన వారికి పండ్లతో పాటు అల్పాహారం అందజేశారు.

# రైతులకు నకిలీ విత్తనాల గురించి అవగాహన సదస్సు

### ప్యాకెట్ విత్తనాలు ధృవీకరించిన విత్తనాలు డీలర్స్ దగ్గరే కొనాలి

### చింతపల్లి ఏడి శ్రీలక్ష్మి కురుమేడు ఫెర్టిలైజర్ దుకాణాలలో తనిఖీలు

చింతపల్లి, మేజర్‌న్యూస్ : రైతులు విత్తనాలు కొనేటప్పుడు డీలర్స్ దగ్గర సర్టిఫైడ్ చేసిన విత్తనాలను కొనాలని, అదేవిధంగా కొనుగోలు చేసేటప్పుడు తప్పనిసరిగా బిల్లు, రిసిప్ట్ తీసుకోవాలని దేవరకొండ ఏడి శ్రీలక్ష్మి రైతులకు సూచించారు. గొల్లపల్లి గ్రామంలోని రైతులతో మాట్లాడుతూ గ్రామాలలో దొరికే, విడిగా దొరికే విత్తనాలను , నకిలీ విత్తనాలను రైతులు కొనవద్దని సూచించారు. కురుమేడులోని ఫెర్టిలైజర్ షాపులను సందర్శించి ,విత్తనాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి .శ్రావణ కుమారి, కురుమేడ్ ఏఈఓ. వి. మాధురి ,రైతులు పాల్గొన్నారు.





# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి, మరొకరికి గాయాలు

## – చిన్నఅడిశర్లపల్లి గ్రామ శివారులోని పెండ్లిపాకల ఎక్స్ రోడ్ దగ్గర జరిగిన ఘటన



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : కొండ మల్లేపల్లి మండలం చిన్న అడిషర్లపల్లి గ్రామ శివారు పెండ్లిపాకల ఎక్స్ రోడ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందడం జరిగింది. మరొకరికి తీవ్ర గాయాలు కావడం జరిగింది. పెరిక శీను అను అతను తండ్రి ముత్యాలు వయసు 27 సంవత్సరాలు వృత్తి తాపీ మేస్త్రిగా పని చేస్తున్నాడు. ఉట్లపల్లి గ్రామం పెద్దవూర మండలం లో తాపీ మేస్త్రిగా పనిచేస్తూ ఉన్నాడు. శుక్రవారం పెరిక శ్రీను, అదే గ్రామానికి చెందిన చిలువల కనకయ్య తండ్రి సత్తయ్య అను ఇద్దరూ కలిసి శ్రీను యొక్క బైక్ నెంబర్ టిఎస్ 05 ఎఫ్ కే 5031 గలదానిపై దేవరకొండకు పని మీద వెళ్లి పని అనంతరం తిరిగి తమ గ్రామానికి వస్తుండగా మార్గమధ్యంలో అదే రోజు మధ్యాహ్నం చిన్న అడిసర్లపల్లి గ్రామ శివారులోని పెండ్లిపాకల ఎక్స్ రోడ్ దగ్గర తమ గ్రామానికి వెళ్ళుటకు రోడ్డు దాటుతుండగా సాగర్ వైపు వెళుతున్న మరొక బైక్ టిఎస్ 05 ఎఫ్ ఆర్ 2158 గల బైక్ ను నడుపు వ్యక్తి అతివేగంగా అజాగ్రత్తగా నడిపి శీను బైకును ఢీకొట్టగా శ్రీను తలకు, ఇతర శరీర భాగాలకు తీవ్రంగా రక్త గాయం అయి అక్కడికక్కడే చనిపోయినాడు. వెనక కూర్చున్న కనక య్యకు కాలు విరిగి రక్త గాయం అయింది. ఇట్టి ఘటనపై మృతుడి భార్య పెరిక అశ్విని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడమైనది ఎస్ఐ రామ్మూర్తి తెలిపారు.

# మర్రిగూడ ఎంపీపీగా గండికోట రాజమణి ఏకగ్రీవ ఎన్నిక



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మర్రిగూడ ఎంపీపీగా గండికోట రాజమణి హరికృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా డిప్యూటీ సీఈవో శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ ఎన్నిక ప్రక్రియను ప్రారంభించారు. రాజమణి ఎంపీపీ ఎన్నికను అంతంపేట ఎంపీటీసీ సభ్యుడు బంతిలాల్ ప్రతిపాదించగా భీమనపల్లి ఎంపిటిసి సభ్యుడు చిలువేరు విష్ణు మద్దతు తెలిపారు. ఓటింగ్ లో పాల్గొన్న ఎంపిటిసి సభ్యులు రా0రెడ్డిపల్లి వెన్నమనేని శోభ రవీందర్ రావు, వెంకేపల్లి తుమ్మల వరప్రసాద్, శివన్నగూడ దాసరి మమత, లెంకలపల్లి ఏర్పుల శ్రీశైలం, ఎంపీపీ అభ్యర్థి తిరుగండ్లపల్లి రాజమణి హరికృష్ణతో సహా ఏడుగురు హాజరయ్యారు. ఎంపీపీ ఎన్నికకు పోటీ లేకపోవడంతో డిప్యూటీ సీఈఓ శ్రీనివాస్ రెడ్డి రాజమణి హరికృష్ణను ఏకగ్రీవం చేసి ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం కాంగ్రెస్ శ్రేణులు పార్టీ కార్యాలయంలో నూతనంగా ఎంపికైన ఎంపీపీని ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్ రావు, జడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి యాదయ్య, మహిళా నాయకురాలు మెండు దీపికా రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు ,యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరయ్యారు.

# సబ్సిడీతో జీలుగ, జనుము విత్తనాలు

## దేవరకొండ ఏ.డి. శ్రీలక్ష్మి

చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలంలోని రైతులు సబ్సిడీపై వచ్చే జీలుగ జనుము విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ ఏ.డి. శ్రీలక్ష్మి, చింతపల్లి ఏవో.పి. శ్రావణి కుమారి రైతులకు సూచించారు. మండలంలోని రైతులకు 2024 వానకాలం పంటల సాగుకు అవసరమైన పచ్చి రొట్టె ఎరువుల విత్తనాలు సబ్సిడీపై అందించేందుకు అందుబాటులో ఉన్నాయి. జీలుగ విత్తనాలు 30 కేజీల బస్తాకు రూ.2790 రూపాయలు ఉండగా ప్రభుత్వం1674 రూపాయలు సబ్సిడీ ఇచ్చి 1116 రూపాయలకు, జనుము విత్తనాల 40 కేజీల బస్తాకు రూ.3630 రూపాయలు ఉండగా 2172 రూపాయల సబ్సిడీ ఇచ్చి 1448 రూపాయలకు రైతులకు అందజేస్తున్నట్లు తెలిపారు. విత్తనాలు అవసరమైన రైతులు పట్టాదారు పాస్ బుక్, ఆధార్ కార్డు జిరాక్స్ తో చింతపల్లి పిఎసిఎస్ కార్యాలయం, గ్రామంలోని రైతు వేదికల్లోని ఏఈఓలను సంప్రదించాలన్నారు. ఈరోజు కొంతమంది రైతులకు వ్యవసాయ అధికారులు విత్తనాలను అందజేశారు.

# చిన్నారులను ఆశీర్వదించిన దూదిపాల శ్రీధర్ రెడ్డి



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : కొండమల్లేపల్లి గ్రామ పంచాయతీకి చెందిన హెచ్ ఎంటివి రిపోర్టర్ బిజిలి లింగం– నిహారికల కుమార్తెలు నవ్య హర్షితల నూతనపట్టు వస్త్రాలంకరణ మరియు వారి కుమారుడు రిత్విక్ పుట్టినరోజు వేడుకలలో పాల్గొని చిన్నారులను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దూదిపాల శ్రీధర్ రెడ్డి ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సలహాదారులు పసునూరి యుగంధర్ రెడ్డి, కొండమల్లేపల్లి మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మూడవత్ మంగ్య నాయక్, రామావత్ రమేష్ నాయక్, కార్తీక్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ గుజ్జుల ప్రేమిందర్ రెడ్డిని గెలిపించండి

## మహేందర్, రాఖీ




నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : బీజేపీ గుజ్జుల ప్రేమిందర్ రెడ్డి నీ గెల్పించండి అని చేవెళ్ల. మహేందర్ అన్నారు. శుక్రవారం బీజేపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు రాఖీ తో కలిసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడితూ ఈ రోజు ప్రేమందర్ రెడ్డ్ కి మద్దత్తుగా ఉమ్మడి జిల్లాలో పట్టభద్రుల ప్రచారం లో తిరిగారు. రాష్ట్రము లో కెసిఆర్ నిరోద్యోగులను మోసం చేసి 10సవంత్సరాలు దోసి వేయిల కోట్లు సంపాదించి నడని అయినా విమర్శలు చేశారు తెలంగాణ రాష్ట్రము వచ్చింది నీళు నియామకాలు అని కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డ్ అబద్దం చెప్పి అధికారం లో ఉండి నిరోద్యోగుల ఉసురు తగులుతుంది అని మెగా డి. యస్. సి వేస్తాను అని నిరద్యోగుల మోసం చేసిన చరిత్ర అని తీన్మార్ మల్లన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ను తిట్టినా ఆయనకే టికెట్ ఇవ్వటం దుర్మార్గుడుకి ఓటు కాకుండా గుజ్జుల. ప్రేమిందర్ రెడ్డికి మొదటి ఓటు వేయాలి అని అయినా అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఒంగురు. రాఖి మీడియా జిల్లా కన్వీనర్ గడ్డం. మహేష్ తరుణ్‌లు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ రాకేష్ రెడ్డిని గెలిపించండి : కంచర్ల

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నల్లగొండలోని వివిధ కార్యాలయాల్లో ఉద్యోగులను కలిసి ఏనుగుల రాకేష్ రెడ్డి గారి సీరియల్ మూడవ నెంబర్ బాక్స్‌లో ఒకటి నెంబర్ వేసి భారీ మెజార్టీతో గెలిపించవలసిందిగా



ప్రచారం నిర్వహించారు. వీరి వెంట, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, కంచనపల్లి రవీంద్రరావు, వట్టిపల్లి శ్రీనివాస్, పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, సయ్యద్ జాఫర్, మెరుగు గోపి,దొడ్డి రమేష్, రేగట్ట మహేందర్ రెడ్డి తదితరులు వెంట ఉన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డి గెలుపును ఆకాంక్షిస్తు విన్నర్స్ స్టడీ హాల్‌లో ప్రచారం బిఆర్ఎస్‌వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మరబోయిన నాగార్జున నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎల్‌పిటి మార్కెట్‌లో గల విన్నెర్స్ స్టడీ హాల్ లో పట్టభద్రుల ఓటర్లను కలిసి, నల్లగొండ–ఖమ్మం –వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ బలపరిచిన ఏనుగుల రాకేష్ రెడ్డి సీరియల్ నెంబర్ మూడో నెంబర్‌లో 1 ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించగలరని బి ఆర్ఎస్‌వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మరబోయిన నాగార్జున విజ్ఞప్తి చేశారు.. అనంతరం వారు మాట్లాడుతూ రాకేష్ రెడ్డి ఉన్నత విద్యావంతుడు, సమాజ సేవకుడు, అంతేకాదు అమెరికాలో ఉన్నతమైన ఉద్యోగం వదులుకొని తమ ప్రాంతానికి సేవా చేయాలని గత కొద్ది కాలంగా నిరుద్యోగ, యువత, విద్యార్థుల సమస్యల గురించి పోరాడుతూ నేడు ఎమ్మెల్సీ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నారు కావున కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన విద్యార్థులకు, నిరుద్యోగుల హామీలు నెరవేర్చా లంటే ప్రశ్నించే గొంతుక శాసన మండలిలో ఉంటే హామీలు నెరవేరుతాయి, కావున ఉన్నత విద్యావంతుడు ఏనుగుల రాకేష్ రెడ్డి మూడవ వరసలో వున్న పేరు పక్కన 1వ నెంబర్ వేసి ముదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించగలరని పట్టభద్రుల ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమములో నోముల క్రాంతి యాదవ్, బొడ్డుపల్లి లింగయ్య, అఖిల్ రెడ్డి, ఆంజనేయులు, శివ కుమార్ , రాము, ఫార్వేజ్, ప్రశాంత్, మహేష్, నాగు నాయక్, సైదులు, పట్టభద్రులు పాల్గొన్నారు.

# ఇదేనా సుపరిపాలన ?

ఏలినవారి లీలలు రోజురోజుకీ వింత గొల్పుతున్నాయి. సుపరిపాలనకు తమను తామే ఓ నమూనాగా ప్రచారం చేసుకునేవాళ్లు, అవినీతి అక్రమాలకు ఆమడదూరమని ప్రకటించుకునేవాళ్లు, క్రమశిక్షణకు నిబద్ధతకు మారుపేర్లమని నీతులు బోధించేవాళ్లు ఏపాటి పనిమంతులో ఆచరణలో పదేపదే రుజువవుతున్నది. వీరి విధానాల ఫలితంగా దగాపడిన ప్రజలు తమ సమస్యలు పరిష్కరించండి మొర్రో అంటూ వీధుల్లోకొచ్చి పోరాడుతుంటే విధులు మరిచిన నేతలు వింత వింత విన్యాసాలు చేస్తూ ప్రజలను, ప్రజా ఉద్యమాలను అపహాస్యం చేస్తున్నారు. దేశవ్యాపితంగా రైతాంగం ఆకలి చావులతో, ఆత్మహత్యలతో అల్లాడుతుంటే నేతలు యోగాసనాలు వేసుకోండి అంటూ సూక్తులు వల్లిస్తున్నారు. ప్రత్యేకించి బీజేపీ పాలిత రాష్ట్రాలు రైతుల ఆగ్రహజ్వాలలతో మండుతుంటే అర్థంలేని దీక్షలు చేస్తూ నీరో చక్రవర్తులను తలపిస్తున్నారు. ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలి వినోదాల్లో తేలియాడుతున్నారు.

బీజేపీ పాలనలో దళితులు, ముస్లింలే కాదు, ఇప్పుడు రైతులు కూడా దేశ రాజకీయ చదరంగంలో పావులుగా మారుతున్నారు. అటు బీజేపీ గానీ, ఇటు టీఆర్ఎస్ గానీ స్వాభిమానంతో బతికే రైతును ప్రభుత్వాల సహాయం మీద ఆధారపడే స్థితికి దిగజార్చి వ్యవసాయాన్ని సంక్షోభంలో కొనసాగిస్తున్నాయి. ఓట్లు అవసరమైనప్పుడు రుణమాఫీ లంటున్నాయి. అవసరం తీరాక ఆ ఊసే మరిచిపోతున్నాయి. అంతెందుకు మన రెండు తెలుగు రాష్ట్రాలలో కూడా అధికారం కోసం ఇద్దరు చంద్రులు రుణమాఫీలు ప్రకటించారు. కానీ అధికారం చేపట్టి మూడేండ్లు ముగుస్తున్నా ఆ రుణమాఫీ ఇంకా సాగుతూ...నే ఉంది..! అప్పట్లో దీనిని వ్యతిరేకించిన ప్రధాని నరేంద్రమోడీ ఉత్తరప్రదేశ్‌లో అధికారం కోసం ఇదే రుణమాఫీని ప్రజలకు వాగ్దానం చేశారు..!! ఇప్పుడేమో "రుణమాఫీ ఒక ఫ్యాషన్ అయిపోయింది' అంటూ వెంకయ్యనాయుడు హేళన చేస్తున్నారు. ఇదంతా ఏరుదాటి తెప్ప తగలేసిన చందంగా ఉంది. ఫలితంగా ఈ దేశంలో ప్రభుత్వాల విధానాల వలన దగాపడుతున్న ప్రజానీకంలో రైతులు ముందు వరుసలోకి వస్తున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అయితే ఈ పరిస్థితి మరీ దారుణంగా ఉన్నది.

నేడు మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్‌లలో ఏం జరుగుతున్నది..? బీజేపీకి ఘనవిజయాలను అందించిన ప్రజలే వారి ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఆందోళనలకు దిగుతున్నారెందుకు..? రాష్ట్రం ఏదైనా, ప్రాంతం ఏదైనా నేడు దేశంలో రైతులు అడుగుతున్నదేమిటి? చేసిన వాగ్దానాలను నిలబెట్టుకోవాలంటున్నారు. రుణమాఫీని తక్షణమే అమలు చేయమంటున్నారు. గిట్టుబాటు ధర కల్పించాలంటున్నారు. బలవంతంగా భూములు గుంజుకుని నిర్వాసితుల్ని చేయొద్దని వేడుకుంటున్నారు. కానీ బీజేపీ చేస్తున్నదేమిటీ? వారి న్యాయమైన కోర్కెలను పెడచెవిన పెడుతున్నది. ఆందోళనకు దిగితే క్రూర అణచివేతకు పూనుకుంటున్నది. కాల్పులకు సైతం ఒడిగడుతున్నది. ఈ కాల్పుల్లో మధ్యప్రదేశ్‌లో ఆరుగురు రైతులను బలితీసుకున్నది. వందలాదిమంది రైతుల రక్తం కండ్లజూసింది. మహారాష్ట్రలో రైతులపై పెల్లెట్‌గన్స్ ప్రయోగించింది. పన్నెండుమంది రైతులను క్షతగాత్రులను చేసింది.

## యూనివర్సిటీ గోల్డ్ మెడలిస్ట్ ఏనుగుల రాకేష్ రెడ్డి కావాలో

# బ్లాక్ మెయిల్ తీన్మార్ మల్లన్న కావాలో పట్టా బద్రులే తేల్చుకోవాలి



- బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు

- పట్టపద్రుల ఎన్నికలో బిఆర్ఎస్ అభ్యర్థి గెలిస్తే కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ప్రజల తరపున హెచ్చరికలా ఉంటుంది

- రాకేశ్ రెడ్డికి ఓటు వేస్తే శాసనమండలిలో ప్రశ్నించే గొంతుక కదం తొక్కుతుంది

- రైతుబిడ్డ విద్యావంతుడు గోల్డ్ మెడలిస్ట్ రాకేష్ రెడ్డి పక్కన ఒకటి అని రాసి బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలి అని పట్టా బద్రులను కోరిన కేటీఆర్

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తానని చెప్పాడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఆరు నెలలు అవుతున్న కూడా రైతులకు ఒక్క రూపాయి కూడా రుణమాఫీ చేయలేదని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. శుక్రవారం వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి ఎనుగు రాకేష్ రెడ్డి గెలుపును కాంక్షిస్తూ చౌటుప్పల్ మండలం దామెర గ్రామంలో ఉన్న బాలాజీ ఫంక్షన్ హాల్ లో మునుగోడు నియోజకవర్గస్థాయి బిఆర్ఎస్ పార్టీ పట్టా బద్రుల ప్రచార సమావేశంలో ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పాల్గొని మాట్లాడుతూ ఎన్నో అబద్ధపు హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని అన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలలో ఎన్ని అమలు అయ్యాయో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడబిడ్డకు 2500 రూపాయలు అకౌంట్ లో పడతాయని చెప్పి ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీ అమలు చేయలేదని మండిపడ్డారు. ఉత్తరప్రదేశ్ ఎన్నికల్లో ప్రియాంక గాంధీ, అదిలాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో రాహుల్ గాంధీ తెలంగాణలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడబిడ్డకు 2500 రూపాయల పథకం అమలు చేస్తున్నామని జుటా మాటలు చెప్పడం సిగ్గుచేటు చర్య అన్నారు. రైతులకు రైతు భరోసా 15 వేలు, కౌలు రైతులకు కూడా 15 వేల రూపాయలు, ధాన్యానికి 500 రూపాయలు బోనస్ ఇస్తా మని చెప్పిన కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇప్పటివరకు ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని అన్నారు.రేవంత్ రెడ్డి రైతు బాంధవుడు కాదని పక్క రియల్ ఎస్టేట్ మనిషి అని ఆయనకు రైతుల కష్టాలు ఏమీ తెలియదని ఎద్దేవా చేశారు. ఉచిత బస్సు పథకం వలన ఆడబిడ్డలు కొట్టుకుంటున్నారు,మగవాళ్ళు తీట్టుకుంటున్నారని అన్నారు.ఆడబిడ్డలకు స్కూటీలు,కళ్యాణ లక్ష్మి ద్వారా లక్షతోపాటు తులం బంగారం ఇస్తానన్న రేవంత్ రెడ్డి ఇప్పటివరకు ఇచ్చారా అని ప్రశ్నించారు. మొట్టమొదట తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కెసిఆర్ హయాంలో 9 సంవత్సరాలలో నాలుగు వందల సంక్షేమ పథకాలు అమలు చేశామని అన్నారు.కెసిఆర్ ఉన్నప్పుడు కరెంటు కష్టాలు లేవని రైతులకు కూడా ఎలాంటి కష్టాలు లేవని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మరలా కరెంటు కష్టాలు, రైతుల కష్టాలు చూస్తూనే ఉన్నామన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఫ్లోరోసిస్ సమస్యతో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతుంటే టిఆర్ఎస్ ప్రభుత్వం నల్లగొండ జిల్లా ప్రజల కోసం మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటి కి మంచినీరు అందించి ఫ్లోరోసిస్ సమస్య లేకుండా చేశామని అన్నారు.తెలంగాణ రాకముందు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఒక్క మెడికల్ కాలేజీ లేదని తెలంగాణ వచ్చాక మూడు మెడికల్ కాలేజ్ లు మంజూరు చేసామన్నారు.వెయ్యి సంవత్సరాలు గుర్తుండేలా శ్రీ యాధాద్రి లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానంను అభివృద్ధి చేశామని తెలియజేశారు.రాష్ట్రంలోనే అత్యధికంగా వరి పండుతున్న జిల్లా ఉమ్మడి నల్లగొండ జిల్లా అని అన్నారు ఆనాడు తెలంగాణ రాకముందు ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఒక్క మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లేదని, కేసీఆర్ వచ్చాక 1600 మెగా వాట్ల ఉత్పత్తి చేశామని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి సెక్రటేరియట్లో లంకె బిందలు ఉన్నాయని అనుకున్నామని కానీ ఇక్కడ ఖాళీ కుండలు ఉన్నాయని చెప్పడం చూస్తుంటే రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ మరలా దోచుకుందామని చూస్తుందని స్పష్టంగా అర్థమవుతుందని అన్నారు. రాష్ట్రంలో ఏ ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీ చేసే మోసపూరిత మాటలు ప్రజలు నమ్మవద్దని అన్నారు. తెలంగాణ అభివృద్ధి కేవలం బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని గుర్తు చేశారు. పట్టాభద్రుల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ మంత్రులు ఎమ్మెల్యేలు మేఘ మదనం చేసి నిలబెట్టిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పై 56 కేసులు ఉన్నాయని అలాంటి వ్యక్తిని పట్టా బద్రుల ఎన్నికల్లో నిలబెట్టి కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే ప్రయత్నం చేస్తుందని అలాంటి వ్యక్తికి పట్టాభద్రులే తమ ఓటుతో సమాధానం చెప్పాలని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సామాన్య రైతుబిడ్డ, విద్యావంతుడు, మంచి యూనివర్సిటీలో గోల్డ్ మెడలిస్ట్ సాధించిన ఏనుగుల రాకేష్ రెడ్డిని బరిలో నిలిపింది అన్నారు.పట్టపద్రుల ఎన్నికలో బిఆర్ఎస్ అభ్యర్థి గెలిస్తే కాంగ్రెస్



పార్టీకి తెలంగాణ ప్రజల తరఫున హెచ్చరికలా ఉంటుందని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాకేశ్ రెడ్డి కి ఓటు వేస్తే శాసనమండలిలో గల్ల బట్టి నిధులు కావాలని నిలదీస్తాడని అలాంటి వ్యక్తికి పట్టాభద్రులు పట్టం కట్టాలని అన్నారు.ఒకవైపు యూనివర్సిటీ గోల్డ్ మేడలిస్ట్ ఏనుగుల రాకేష్ రెడ్డి మరోవైపు బ్లాక్ మెయిల్ తీన్మార్ మల్లన్న ఎవరు కావాలో పట్టా బద్రులే తెలుసుకోవాలని అన్నారు.రైతుబిడ్డ విద్యావంతుడు గోల్డ్ మెడలిస్ట్ రాకేష్ రెడ్డి పక్కన ఒకటి అని రాసి బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని పట్టాభద్రులను కోరారు. కార్యక్రమంలో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి ,మాజి రాజ్యసభ సభ్యులు బడుగు లింగయ్య యాదవ్,మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్, క్యామ మల్లేష్, పల్లె రవికుమార్, చెరుకు సుధాకర్, చౌటుప్పల్ సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి బిఆర్ఎస్ చౌటుప్పల్ మండల పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్, నాయకులు బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, పెద్దిటి బుచ్చిరెడ్డి, పరమేష్, చిన్నం బాలరాజు, ఉడుగు మల్లేష్, ఢిల్లీ మాధవరెడ్డి, తొర్పునూరి నరసింహ గౌడ్, సుర్వి బాలరాజు గౌడ్, చెవగొని మహేష్ గౌడ్, గంజి వినయ్ అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు, పట్టా బద్రులు పాల్గొన్నారు.

# చెరువు కబ్జాకు గురికాకుండా కాపాడాలని వినతి

## చెరువు సంఘం అధ్యక్షుడు కందరబోయిన వీరస్వామి





కోదాడ, మేజర్ న్యూస్ : కోదాడ పెద్ద చెరువు కబ్జాకు గురికాకుండా కాపాడాలని కోరుతూ చెరువు సంఘం అధ్యక్షుడు కందరబోయిన వీరస్వామి ఆధ్వర్యంలో వేర్వేరుగా వినతి పత్రాలు అందజేశారు. ఆర్డీఓ, తహశీల్దార్, ఎన్ఎస్పీ, డీఎస్పీ కార్యాలయాల్లో మత్స్యకార్మికుల సంతకాలతో కూడిన వినతి పత్రాలను వేర్వేరుగా అందజేశారు. గతంలో కోదాడ పెద్ద చెరువు విస్తీర్ణం 742 ఎకరాలు కాగా, ఆక్రమణలతో కాలక్రమంలో 450 ఎకరాల విస్తీర్ణముకు కుంచించుకపోయిందన్నారు. రామిరెడ్డిపాలెం వెళ్లే రోడ్డులో సుమారు 8 ఎకరాల విస్తీర్ణం మేర మట్టి పోసి కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, అధికారులు అడ్డుకోవాలని వినతి పత్రాల్లో కోరినట్లు పేర్కొన్నారు. కోశాధికారి వేముల పుల్లయ్య, కార్యదర్శి ఐతనబోయిన వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు, చెరువు సభ్యులు మద్రి సంతోష్, గుండ్లపల్లి రామారావు, నాగేంద్ర బాబు పాల్గొన్నారు.


# ఆండాళ్ అమ్మవారి ఊంజల్ సేవా ఉత్సవం

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ప్రముఖ పుణ్యక్షేత్రంలో యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం శుక్రవారం ఆలయంలో నిత్య పూజలతో పాటు సంప్రదాయ పర్వాలు నిర్వహించారు. గర్భాలయంలో స్వయంభులకు ఆస్థాన పరంగా పూజించిన తదుపరి సాయంత్రం వేళ ఆండాళ్ అమ్మవారి ప్రత్యేక అలంకరణలతో తీర్చిదిద్ది ఉంజల్ సేవా ఉత్సవాన్ని చేపట్టారు. ముత్యాల పల్లకి పై అలంకృత అయిన అమ్మవారిని ఆరాధిస్తూ పూజారులు హారతి నివేదించారు. ఆస్థాన విద్వాంసులు సన్నాయి రాగాలు డోలు వాయిద్యాలు మేళతాళాలతో సంకీర్తనలు పలికించి అమ్మవారికి నివేదన సమర్పించారు. ప్రధాన ఆలయంలో శుక్రవారం పురస్కరించుకొని ఆండాళ్ అమ్మవారి ఉంజల్ సేవ మహోత్సవం అర్చకులు నిర్వహించారు. శుక్రవారం వివిధ కైంకర్యాల్లో వచ్చిన ఆదాయం 48,44,197.



# కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయం

## ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : నల్గొండ, ఖమ్మం, వరంగల్ కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెఎల్సి అభ్యర్థిగా పోటీచేస్తున్న తీన్మార్ మల్లన్నను పట్టభద్రులు అత్యంత మెజార్టీ తో గెలిపించాలాని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఓరుగంటి సత్యనారాయణ, పెండెం రామ్మూర్తి అన్నారు. స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం మండల కేంద్రంలోనూ మండల పరిధిలోని వెంపటి, అన్నారం కొత్తగూడెం గొట్టిపర్తి రావులపల్లి తదితర గ్రామాలలో లో తీన్మార్ మల్లన్న గెలుపు కోసం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూబి ఆర్ ఎస్ ప్రభుత్వం యొక్క అవినీతిని ప్రశ్నించినందుకు మల్లన్న పై 58 అక్రమ కేసులు పెట్టినప్పటికీ వెనుకాడకుండా రాజీ లేని పోరాటం చేసిన వ్యక్తి అని అతనిని కొనియాడినారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ నల్లు రామచంద్రారెడ్డి చింతకుంట వెంకన్న చిలుకల వెంకన్న కేతిరెడ్డి రవీందర్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షుడు రాంబాబు యాదవ్ గంగరాజు యాదవ్, యాకయ్య, కటకం వెంకటేశ్వర్లు ,కటకం సూరయ్య కటక ముప్పలయ్య కటకం శీను ముత్యాల వెంకన్న, కొండా రాజు అక్కినపల్లి నరేష్, రాములు, అబ్దుల్, నరేష్, బొంకురి రమేష్, సుమన్, నాగయ్య పాల్గొన్నారు.

***బీబీనగర్ :*** ఖమ్మం,నల్లగొండ,వరంగల్ పట్టభద్రుల కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి





తీన్మార్ మల్లన్నకు భారీ విజయాన్ని అందించాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి అన్నారు.శుక్రవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా మండలకేంద్రంలోని ఉపాధ్యాయులు,పట్టభద్రులు తీన్మార్ మల్లన్నకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు.అనంతరం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా గొంతుకను చట్టసభలో వినిపించేందుకు తీన్మార్ మల్లన్నను ఎమ్మెల్సీ చేయవల్సిన అవసరం ఎంతైన ఉందని నాయకులకు, కార్యకర్తలకు సూచించారు.పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పట్టభద్రులకు చేసిందేమీ లేదని అన్నారు.అదేవిదంగా ధాన్యం కొనుగోళ్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం మద్దతు ధర ఇస్తుందని అన్నారు.రైతులు అధైర్యపడొద్దని తడిసిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు.తెలంగాణ రాష్ట్రన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.రాబోయే రోజుల్లో మరెన్నో సంక్షేమ పథకాలు అమలు అవుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటీసీ గోళి ప్రణీతపింగల్ రెడ్డి,ఎంపిటీసీ గోళి నరేందర్ రెడ్డి,టంటం భార్గవ్,పంజాల రామాంజనేయులు గౌడ్,మాజీ సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మిశ్రీనివాస్,జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్,పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు పంజాల పెంటయ్య గౌడ్,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పలాంచి శ్రీకాంత్,శివ,నాయకులు టంటం లక్ష్మయ్య,సందిగారి బస్వయ్య,మనోహర్,ఎనారగొని మహేష్,పంజాల శ్రీనివాస్ గౌడ్,శ్రీకాంత్ గౌడ్,పింగల్ అన్న సేవాదల్ అధ్యక్షుడు ఎండి మోయిన్,కాసుల రఘునందన్ గౌడ్,తుమ్మల నర్సింహ రెడ్డి,సదానంద్ గౌడ్,

***చింతపల్లి :*** నల్లగొండ, ఖమ్మం వరంగల్ జిల్లాల కాంగ్రెస్ పార్టీ బలపరిచిన



ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు పట్టభద్రులందరూ సంపూర్ణ మద్దతు ప్రకటించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ మహమ్మద్ రియాజ్, నల్గొండ జిల్లా కోఆర్డినేటర్ ముద్దం మల్లేష్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం నల్లగొండ, వరంగల్ ఖమ్మం జిల్లాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పూర్తిగా నిర్మూలించాలంటే కేవలం ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ఎన్నికలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ సంక్షేమ పథకాలు విడుదలవారీగా అమలు చేసేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. భాజాపా, బిఆర్‌యస్ ఎమ్మెల్సీఅభ్యర్థులను చిత్తుగా ఓడించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో తెలంగాణ వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ పాల్గొన్నారు.



***నూతనకల్ :*** నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను పట్టభద్రులందరూ తమ మొదటి ప్రాధాన్యత ఓటును వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేక రులతో మాట్లాడుతూ కష్టకాలంలో విద్యార్థులను సామాన్య ప్రజలను తన ఛానల్ ద్వారా మేల్కొల్పి సమస్యల పరిష్కారానికి కృషిచేసిన గొప్ప వ్యక్తి మల్లన్న అని, విద్యార్థులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు ప్రభుత్వ ప్రవేట్ సంస్థలో పనిచేసే పట్టభద్రులు అందరూ కలిసి 2వ క్రమ సంఖ్య పై గల గుర్తుపై తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించగలరని పట్టభద్రులను వారు కోరారు.

***కొండమల్లేపల్లి :*** పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయమని



మాజీ ఎమ్మెల్యే కుడుదుల నగేష్ అన్నారు. కొండమల్లేపల్లిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దూదిపాల శ్రీధర్ రెడ్డి సమక్షంలో ఏర్పాటు చేసిన సమావేశానికి శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో భాగంగా ఆయన దేవరకొండ ఇన్చార్జిగా వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది కాబట్టి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించుకుంటే నిరుద్యోగులకు న్యాయం జరుగుతుందని అన్నారు. దేశంలో 45 శాతం నిరుద్యోగులు ఉన్నారని ఆయన ఆవేద వ్యక్తం చేశారు. నాటి నుండి పోరాటపటమగలిగిన తీన్మార్ మల్లన్నను గెలిపించుకుంటే నిరుద్యోగ వ్యవస్థ పై పోరాడుతారని అన్నారు. దేవరకొండ నియోజకవర్గంలో సుమారు పదివేల రెండు వందల మంది పట్టభద్రుల ఓట్లు ఉన్నాయని అందులో దాదాపు 80 శాతం కాంగ్రెస్ పార్టీకే పడతాయన్నారు. కార్యకర్తలు ఉత్సాహంగా పనిచేస్తున్నారని అభినందించారు. ప్రతి ఓటర్ ను కలిసి ఓటును అభ్యర్థించాలని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దూదిపాల శ్రీధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఊట్కూరు వేమన్ రెడ్డి, వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, పసునూరి యుగేందర్ రెడ్డి, ఎంపిటిసి జగన్, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్,పట్టణ అధ్యక్షులు కైసర్ ఖాన్, కొడిదల వెంకటయ్య, మైనంపాటి అశ్విన్ రెడ్డి,కిరణ్, ఎలిమినేట్ సాయి తదితరులు పాల్గొన్నారు.



***చౌటుప్పల్ :*** నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు మోగుదాల రమేష్ గౌడ్ పట్టాభద్రులను కోరారు. శుక్రవారం పత్రికా ప్రకటన ద్వారా వారు తెలియజేస్తూ నిరుద్యోగులకు ఉద్యోగల కల్పనలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని. వంద రోజుల పాలనలోనే ముప్పై వేల ఉద్యోగాలు కాంగ్రెస్ పార్టీ కల్పించిందని అన్నారు. పట్టభద్రులు ఎవరికి ఓటు వేస్తే న్యాయం జరుగుతుంది అని ఆలోచించాలి. తీన్మార్ మల్లన్న నిరుద్యోగులకు, ప్రభుత్వానికి అనుసంధాన కర్తగా ఉంటారని అన్నారు.ఈ నెల 27న జరిగే ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు నిరుద్యోగ యువత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

***నల్గొండ టౌన్ :*** నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో




కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమురయ్య భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నల్లగొండ, ఖమ్మం,వరంగల్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గానికి జరగనున్న శాసనమండలి ఎన్నికల్లో కాంగ్రెస్ కు మద్దతివ్వాలని సీపీఎం రాష్ట్ర పార్టీ నిర్ణయించిందన్నారు.పార్లమెంట్ ఎన్నికల్లో లౌకిక విలువలు, ప్రజాస్వామ్యం కోసం, ఇండియా బ్లాక్ భాగస్వామి అయిన కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తున్నామన్నారు. దేశవ్యాప్తంగా ఇండియాకుటంలో భాగంగానే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన తీన్మార్ మల్లన్నకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. అదేవిధంగా ఇప్పుడు కూడా బీజేపీని ఓడించటం కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మద్దతు ప్రకటిస్తున్నదని, పట్టభద్రులైన ఓటర్లు కాంగ్రెస్ అభ్యర్థికి ఓటేసి గెలిపించాలని, మతోన్మాద బీజేపీని ఓడించాలని సీపీఎం పిలుపునిస్తుందన్నారు. దేశవ్యాప్తంగా ఐదు విడుదలగా జరిగిన పార్లమెంటు ఎన్నికలలో ఇండియా కూటమికే గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పోలింగ్ సరలి బట్టి తెలుస్తుందన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూని చేసే విధంగా దేశంలో మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని విమర్శించారు. మతాల మధ్య చిచ్చుపెట్టి ప్రజల మధ్య వైశ్యామ్యాలును సృష్టిస్తుందని విమర్శించారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం పదేళ్ల పాలనలో నిరుద్యోగాన్ని పెంచి పోషించిందని విమర్శించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతను ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వకుండా మోసం చేసిందని పేర్కొన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో బిజెపి అభ్యర్థికి, టిఆర్ఎస్ అభ్యర్థికి నిరుద్యోగ యువతీ యువకులు పట్టభద్రుడు ఓటు వేయకుండా తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. సిపిఐఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని పట్టభద్రులందరూ ఇండియా కూటమి అభ్యర్థి అయిన తీన్మార్ మల్లన్న గెలిపించేందుకు పార్టీ నాయకులు జిల్లా వ్యాప్తంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగ సమస్య తీవ్రంగా పెరిగిందని పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, నారి ఐలయ్య, చిన్నపాక లక్ష్మీనారాయణ, పాలడుగు నాగార్జున, బండ శ్రీశైలం, డంబికార్ మల్లేష్, పాలడుగు ప్రభావతి, జిల్లా కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, దండంపల్లి సత్తయ్య మంగారెడ్డి, వెంకటేశ్వర్లు, టి.రాంమూర్తి పాల్గొన్నారు.

# కేజీఎన్ క్లాత్ బజార్ ప్రారంభం

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దూదిపాల శ్రీధర్ రెడ్డి



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : కొండమల్లేపల్లి మండల కేంద్రంలో దేవరకొండ రోడ్డు నందు గల పోస్ట్ ఆఫీస్ కార్యాలయం సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన కేజీఎన్ క్లాత్ బజార్‌ను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దూదిపాల శ్రీధర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత స్వయం శక్తితో ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సలహాదారు పసునూరి యుగేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, అశ్విన్ రెడ్డి, కందుల వెంకటరెడ్డి, నజీర్ మౌలానా పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబం మేఘన్న చేయూత



**శ్రీరంగాపురం మేజర్ న్యూస్ :** శ్రీరంగాపురం మండల పరిధిలోని తాటిపాముల గ్రామానికి చెందిన  పుల్లసి ఝాన్సీ అనారోగ్యంతో... వనపర్తి జిల్లా ఆసుపత్రి నందు మరణించడం జరిగింది. ఇట్టి విషయం మండల నాయకులు వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి దృష్టికి తీసుకుపోగా మరణించిన కుటుంబానికి సానుభూతి తెలియజేయడం జరిగింది.దుఃఖంలో ఉన్న అట్టి కుటుంబాన్ని ఓదార్చవలసిందిగా ఎంఎల్ఏ మేఘా రెడ్డి కాంగ్రెస్ నాయకులను ఆదేశించడం జరిగింది. మరణించిన కుటుంబానికి శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల బీసీ సెల్ అధ్యక్షులు పలుస రాజా గౌడ్ మరియు అంకె వెంకటయ్య నాయుడు  చేతుల మీదుగా 5000/- రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ప్రభుత్వం తరుపున ఆకుటుంబాన్ని ఆదుకుంటామని మండల నాయకులు హామీ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, శ్రీరంగాపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చిన్నాగౌడ్, మండల బీసీ సెల్ అధ్యక్షులు పలుస రాజా గౌడ్, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి  జే ఆశన్న, కాంగ్రెస్ నాయకులు అంకె వెంకటయ్య నాయుడు మరియు తాటిపాముల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొని మృతదేహానికి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన బీజేపీ నాయకులు




**వనపర్తి రూరల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అచ్యుతపురం గ్రామం లో పెనిమిళ్ల నాగమ్మ మృతి చెందిన విషయం తెలుకున్న గ్రామ బీజేపీ ఇంచార్జి బి గాంధీ మృతుని కుటుంబాన్ని పరామర్శించి రూ. 5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట బీజేపీ సీనియర్ నాయకులు నరేందర్ గౌడ్, రామస్వామి, రామస్వామి, దాది కొండన్న , గుజ్జుల రమేష్, బాలకృష్ణ ఉన్నారు.

## ఈత కోసం వెళ్లిన యువకుడు ప్రాణం తీసుకున్నాడు





**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని యన్మన్ గండ్ల గ్రామానికి చెందిన మంగలి హరిబాబు కుమారుడు ఆంజనేయులు ( 26 )శుక్రవారం మధ్యాహ్నం తన స్నేహితులతో కలిసి గ్రామ సమీపంలో గల పెద్ద చెరువులో సరదాగా ఈత కొట్టడానికి వెళ్ళాడు.ఈత కొడుతూ నీటి మధ్యకు వెళ్ళిన ఆ యువకుడికి దమ్ము వచ్చి ఊపిరాడక నీటిలో మునిగి పోతుండటం గమనించి అతడితో పాటు ఈత కొడుతున్న యువకులు నీటిలో నుండి పైకి లాగే ప్రయత్నం చేశారు. అతడిని బయటకు లాగేందుకు వారికి కూడా శక్తి సరిపోక పోవడంతో వారందరూ చూస్తుండగానే ఆ యువకుడు నీటిలో మునిగిపోయి ప్రాణాలు కోల్పోయాడు. సంఘటన గురించి తెలుసుకున్న గ్రామస్తులు అతని కుటుంబ సభ్యులు అక్కడికి వెళ్లి యువకుడు శవం కోసం చెరువు నీటిలో గాలించినా ఫలితం లేకపోవడంతో స్థానిక పోలీసులు గజ ఈతగాళ్లను పిలిపించి వారిచేత మృతదేహాన్ని బయటికి తీయించారు.

# రైతులకు డీలర్లు నాణ్యమైన విత్తనాలు మాత్రమే అమ్మాలి



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి రైతులకు డీలర్లు నాణ్యమైన విత్తనాలను మాత్రమే అమ్మాలని నాగర్ కర్నూల్  సహాయ వ్యవసాయ సంచాలకులు ఎల్ రమేష్ బాబు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని దాసుపల్లి గ్రామంలోని రైతు వేదికలో మండలంలోని విత్తన, ఎరువులు, పురుగుమందుల డీలర్లకు  సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీలర్లు తప్పనిసరిగా నాణ్యమైన విత్తనాలు మాత్రమే రైతులకు అమ్మవలెనని, నాసిరకం విత్తనాలు అమ్మినట్లయితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. రైతులకు విధిగా బిల్ అందజేయాలని తెలిపారు.స్టాక్ రిపోర్ట్ తప్పనిసరిగా దుకాణంలో నమోదు చేయాలని మరియు విత్తనాలను ఎక్కువ దొరకి అమ్మకూడదని, కాలపరిమితి అయిపోయిన విత్తనాలను అమ్మకూడదని తెలిపారు ఎరువులను తప్పకుండా ఈ- పి ఓస్ మెషిన్ ద్వారానే అమ్మవలెనని మరియు తగినన్ని ఎరువులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ ఎవరైనా గ్రామాలలో నకిలీ విత్తనాలను అమ్మినట్లయితే వారిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్ సందీప్ రెడ్డి, ఎస్సై నరేష్, వ్యవసాయ విస్తరణ అధికారులు డీలర్లు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే జయరాములు వర్ధంతి





**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఐక్యవేదిక ఆధ్వర్యంలో స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే జయరాములు  39వ వర్ధంతి ని ఐక్యవేదిక, బిసి సంఘాలు, బహుజన సంఘాల నాయకులు మర్రికుంట సమీపంలోని పాలకేంద్రం ముందు ఉన్న ఆయన సమాధికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా కేంద్రంలోని ఎంఐఎస్ ఫంక్షన్ హాల్ లో జయరాములు  వర్ధంతి సభను , బీసీ సదస్సును ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ ప్రారంభించారు. జయరాములు ఆశయాలతో వారి అడుగుజాడల్లో నడుస్తూ బీసీలకు దామాషా ప్రకారం చట్టసభల్లో, రాబోవు స్థానిక సంస్థల్లో వాటాలు పెంచాలని వక్తలందరూ ముక్తకంఠంతో కోరారు. ఈ కార్యక్రమంలో జయరాములు కుటుంబ సభ్యులతో పాటు సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు, జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, ముఖ్య వక్తగా వచ్చిన ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ , స్వేరో రాష్ట్ర నాయకులు కిరణ్ కుమార్, మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, హైకోర్టు అడ్వకేట్ ప్రతాప్, లెక్చరర్స్ ఫోరం అధ్యక్షుడు రామకృష్ణ, టీ జేఏస్ జిల్లా అధ్యక్షుడు ఖాదర్ పాషా, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్  సభ్యులు గంధం నాగరాజు, వనపర్తి గద్దర్ రాజారాం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సతీష్ యాదవ్ ను సభలో సన్మానించారు.

## సమాజంలో ఆదర్శవంతమైన పోలీస్ అధికారిగా తయారవ్వాలి

### - మల్టీ జోన్  రెండవ ఐజి శ్ సుధీర్ బాబు








**పాలమూరు మేజర్ న్యూస్ :** సమాజంలో ఆదర్శవంతమైన పోలీస్ అధికారిగా గుర్తింపు తెచ్చుకోవాలని మల్టీ జోన్  రెండవ ఐజి సుధీర్ బాబు అన్నారు. శుక్రవారం జడ్చర్ల పోలీస్ శిక్షణ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఐజి  సుధీర్ బాబు మాట్లాడుతూ పోలీస్ డిపార్ట్మెంట్లో ఉద్యోగం చేయడమంటే సమాజసేవలో పాల్గొన్నట్లే అన్నారు. నిబద్ధతతో పని చేయాలని అనునిత్యం ఇండోర్ మరియు అవుట్డోర్ పై శిక్షణ నందు దృష్టి సారించి విజ్ఞానాన్ని పెంచుకోవాలన్నారు. ప్రజలను మోసం చేసే విధానాలు మారుతున్నాయని వాటికి అడ్డుకట్ట వేసేందుకు పోలీస్ యంత్రాంగం సిద్ధమవ్వాలన్నారు. సమాజం గర్వించేటట్లు విధులు నిర్వహించాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల  శిక్షణ తీసుకొని,  సైబర్ నేరాలపట్ల ప్రజలకు  అవగాహన కల్పించాలన్నారు. అనంతరం పోలీస్ శిక్షణ కేంద్రంలో  మొక్కను నాటారు.కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ చిత్తరంజన్, అదనపు ఎస్పీ రాములు, డిటిసి డిఎస్పి నర్సింలు, మహబూబ్ నగర్ డి ఎస్పీ, సిబ్బంది పాల్గొన్నారు.

## పంచాయతీ విద్యుత్ మీటర్లకు ఎంసీబీ ఏర్పాటు చేయాలి



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** నవాబ్ పేట మండల పరిధిలోని తీగలపల్లి గ్రామంలో ఉన్న విద్యుత్ స్తంభాలకు ఉన్న మీటర్లకు అక్కడక్కడ ఎంసీబి ఏర్పాటు చేయకుండా బహిరంగంగా వదిలేసిన విషయం పై ఆ గ్రామ నాయకులు నెత్తి కొప్పుల ఆశన్న స్పందించి వైర్ల తేలి ఉన్నాయి అని ప్రమాదం జరిగే అవకాశం ఉందని అంటున్నారు. గ్రామ పంచాయతీ అధికారులు విద్యుత్ స్తంభాలకు ఉన్న మీటర్ల దగ్గర ఎంసీబీ  ఏర్పాటు చేసి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.

## పురుగుల మందు తాగి యువకుడు మృతి



**వడ్డేపల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొంకల గ్రామానికి చెందిన  బోయ గోకారి కొడుకైన శివరామ్ వయసు 22 సంవత్సరాలు గత సంవత్సరం నుండి అప్పుడప్పుడు కడుపు నొప్పితో బాధపడుతు ఉండేవాడు నిన్న తేదీ 23న రాత్రి 10  గంటలకు ఇంట్లో అన్నం తిని బయటికి వెళ్లి వస్తానని చెప్పి  తర్వాత అర్ధ రాత్రి 2:30 గంటలకు తన స్నేహితుడైన తిరుమల్ కు ఫోన్ చేసి మా పొలం సమీపంలో ఉన్న ఈదమ్మ గుడి దగ్గర గడ్డి మందు తాగినానని  చెప్పగా కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్ లో కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ కోలుకోలేక శుక్రవారం నాడు మధ్యాహ్నం 12 గంటలకు చనిపోయినట్లు తండ్రి ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడమైనది.

# ప్రభుత్వ పాఠశాలల వద్ద మత్తు పదార్థాలు విక్రయాలు

● డ్రగ్స్,గంజాయి పై ఎక్సైజ్, పోలీస్ అధికారులు దృష్టి సారించాలి ● ప్రజా సమస్యల పరిష్కరించడానికే ప్రజా పాలన ● సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి

పూడూరు మేజర్ న్యూస్ (మే 24)ః అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు గ్రామాలలో ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మల్లేశం అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేసినప్పుడే అభివృద్ధి సాధ్యమని అన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజలందరికీ అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు ముఖ్యంగా గ్రామాలలో కరెంటు, తాగునీరు సమస్యలు తలెత్తకుండా చూడాలని సూచించారు గ్రామాలలో ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. గ్రామాలలో ఇప్పటికే 10 కోట్ల ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో సిసి రోడ్లు వేసినట్లు తెలిపారు అధికారులు ప్రతి గ్రామాన్ని సందర్శించి గ్రామాలలో ఏ సమస్య ఉన్న పరిష్కరించాలని తెలిపారు. రైతులకు కరెంటు కష్టాలు లేకుండా చూడాలని 24 గంటల ఉచిత కరెంటు ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. వేసవికాలంను దృష్టిలో పెట్టుకొని ముందు చూపుతో తాగునీటి సమస్యలు తలెత్తకుండా 35 లక్షలతో తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేసినట్లు తెలిపారు. నిరుపేదలందరికీ ప్రతి ఆర్థిక సమాచారానికి 3,500 ఇందిరమ్మ ఇల్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం 200 యూనిట్స్ వరకు ఉచిత కరెంటు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఎవరు కూడా కరెంటు బిల్లులు చెల్లించవద్దని సూచించారు ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాల వద్ద చాక్లెట్, ఐస్ క్రీమ్లలో మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. వేరే ఇతర ప్రాంతాల నుండి వచ్చి గంజాయి మత్తు పదార్థాలు విక్రయిస్తున్న వారిపై ప్రత్యేక నిఘా పెట్టాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని టోల్ ఫ్రీ నెంబర్ 0948058577 అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మేఘమాల ప్రభాకర్ గుప్తా, కో-ఆప్షన్ సభ్యులు అయుబ్ ఖాన్, మండల ప్రత్యేక అధికారిని సుధారాణి ,ఎంపీడీవో పాండు, తాసిల్దార్ రమాదేవి, మండల విద్యాధికారి హరిచంద్ర, ఏపీఓ రాములు, ఎంపీటీసీలు సురేందర్, ఆరిఫ్ ఖాన్, లక్ష్మణ్, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ జిల్లాలో జోరందుకున్న ధాన్యం కొనుగోలు

● హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు
● ఇప్పటి వరకు 8,572 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు
● రైతుల ఖాతాలో రూ.14.24 కోట్ల జమ





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 24)ః మేడ్చల్ జిల్లాలో యాసంగి వరి ధాన్యం కొనుగోలు జోరందుకున్నది వివరాల్లోకి వెళితే... అధికారిక సమాచారం ప్రకారం ఇప్పటి వరకు గత సంవత్సరం కంటే అధికంగానే రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేశారు. గత ఏడాది మే 23 నాటికి 4,438. 200 టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా, ఈ సారి ఇప్పటి వరకు (మే 23 నాటికి ) 8,572.800 టన్నులు ధాన్యం కొనుగోలు చేసినట్టు సమాచారం. ఈ సీజన్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిన తర్వాత జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ప్రతి రోజు కొనుగోలు కేంద్రాలను పరిశీలించి, సిబ్బందికి సూచనలు ఇవ్వడంతో పాటు కొనుగోలును వేగవంతం చేసేందుకు చర్యలు చేపట్టారు. ఇప్పటికే జిల్లాలో 1, 378 మంది రైతుల నుండి 8,572.800 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రూ.18.85 కోట్లకు కొనుగోలు చేసి 1,131 మంది రైతులకు రూ.14.24 కోట్లను జమ చేశారు.

కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైతులకు 82 శా తం డబ్బులు చెల్లించడం విశేషం. గత ఏడాది కంటే అధిక ధాన్యం కొనుగోలు చేశారు. గత ఏడాది ఈ సమయానికి 24 శాతం రైతుల ఖాతాలో జమ చేయగా, ఈ ఏడాది 82 శాతం రైతులకు జమ చేశారు. దీనితో, రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలలాను తనిఖీ చేసిన డిఈఓ రేణుక దేవి


కొనసాగుతున్న పనులను పరిశీలిస్తున్న డిఈఓ రేణుకాదేవి

దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (మే 24)ః అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో కొనసాగుతున్న మరమ్మతుల పరిశీలన. అమ్మ ఆదర్శ పాఠశాలలో కమిటీల ద్వారా చేపట్టే పనులను ఈనెల 30 వరకు పూర్తిచేయాలని అధికారులకు ఆదేశిం చారు. శుక్రవారం మండలంలోని సూరయ పల్లి సాలింపూర్ చెల్లాపూర్ పాఠశాల లో పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి రేణుక మాట్లా డుతూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు వచ్చిన నిధులను పూర్తిగా సద్విని యోగం చేసుకోవాలన్నారు. కనీస వసతులైన నీటి సౌకర్యం టయిలెట్స్ మరమ్మ తులు తదితర పనులను చేపట్టాలన్నారు. పనులన్నీ నాణ్యతగా ఉండాలని సూచించారు వర్షాలు కురిసే సమయంలో లీకేజీలు ఉంటే సరి చేసుకోవాలన్నారు పర్యవేక్షిస్తూ వేగవంతంగా పూర్తయ్యేలా సంబంధిత ఆదేశించారు. సంబంధిత పాఠశాల ఉపాధ్యాయులు అత్యవసరమైన పనులను సంబందింత గుర్తించి దగ్గరుండి వాటిని చేపట్టేలా చేపట్టేలాచర్యలు తీసుకోవాలన్నారు. ఎంపిడివో విజయలక్ష్మి ఎంఈవో వెంకటయ్య చెల్లాపూర్ పంచాయతీ సెక్రెటరీ వెంకటేష్ హెచ్ఎం లు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సెంద్రీయ ఎరువులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి


సేంద్రియ ఎరువులు పరిశీలిస్తున్న పంచాయతీ కార్యదర్శి

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మే 24)ః సెంద్రీయ ఎరువులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండల కేంద్రంలో డంపింగ్ యాడ్ ను ఆయన సందర్శించి సెంద్రీయ ఎరువులను పరిశీలించారు. అనంతరం డంపింగ్ యాడ్ లో ఎనిమిది క్వింటాళ్ల సెంద్రీయ ఎరువులు తయారు చేసి సిద్ధంగా ఉంచామని, అవసరమైన రైతులు పోలాలకు వినియోగించుకోవాలని తెలిపారు. ఇట్టి ఎరువులకు కీలోకి రూ.5 చొప్పున విక్రయాలు చేస్తున్నామని ఆసక్తి గల రైతులు ఎరువులను తీసుకెళ్లి సద్వినియోగం చేసుకోవాలన్నారు. సెంద్రీయ ఎరువుల ద్వారా రైతులు పండించే పంటలు అధిక దిగుబడులు ఇస్తాయని, పంటలను ఎంతో పుష్టికంగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిక


కాంగ్రెస్‌లో చేరిన నాయకులు

దోమ, మేజర్ న్యూస్ (మే 24)ః దోమ మండల పరిధిలోని రాకొండ గ్రామనికి చెందిన 3. వార్డుమాజీ వార్డు నెంబర్ గుగ్గిల లక్ష్మి నర్సిములు శుక్రవారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సమక్షంలో పార్టీలో కలిశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. పార్టీ ప్రతిష్ట కోసం ఎల్లవేళలా కష్టపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు లక్ష్మయ్య, వెంకటయ్య, మాజీ ఉపసర్పంచ్ కొత్త జంగయ్య, చాపల శ్రీనివాస్, మజ్జిగ వెంకటయ్య,కొత్త చంద్రయ్య, మజ్జిగ మహేష్, బండిచిన్న నరసింహులు, మజ్జిగ నరసింహులు, కొత్త అంజయ్య,బండి రమేష్,బండి జంగయ్య, మజ్జిగ సంతోష్, కావాలి లక్ష్మయ్య,మజ్జిగ శ్రీనివాస్, బండి నర్సిములు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం రైతులందరికీ బోనస్ వెంటనే ఇవ్వాలి

● మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరోత్తం రెడ్డి



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (మే 24)ః మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరోత్తంరెడ్డి శుక్రవారం విలేకర్ల సమావేశం లో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సన్న రైతులు మాత్రమే బోనస్ ఇస్తామని ప్రకటిచింది కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అన్ని వడ్ల కు బోనస్ ప్రకటించాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో రైతులు పండించిన అన్ని వడ్లకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని ఎన్నికల సమయంలో చెప్పారు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మాట మరిచిందని అన్నారు. సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని చెప్పడం ఆశ్చర్యకరంగా ఉంది అన్నారు. వెంటనే అన్ని అన్ని వడ్ల కు బోనస్ ప్రకటించాలి కోరారు.

# అంగరంగ వైభవంగ తిరుమలనాథ స్వామి కళ్యాణ మహోత్సవం

పాల్గొన్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి





పూడూరు మేజర్ న్యూస్ (మే 24)ః ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని రాకంచెర్ల గ్రామంలో వెలసిన శ్రీ తిరుమలనాథ స్వామి కళ్యాణ మహోత్సవాన్ని మాజీ సర్పంచ్ డిసిసి ప్రధాన కార్యదర్శి పెంటయ్య ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ముఖ్య అతిథులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ..స్వామివారి కరుణాకటాక్షాలతో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ ఆర్థిక సంవత్సరంలో వర్షాలు బాగా పడి పంటలు సుభిక్షంగా పండి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని స్వామివారిని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మల్లేశం, జడ్పిటిసి మేఘమాల ప్రభాకర్ గుప్తా, సొసైటీ చైర్మన్ సతీష్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు కడుమూరు ఆనందం, రఘునాథరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్ రెడ్డి, జేఏసీ రాష్ట్ర కన్వీనర్ వెంకటేశ్వర రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు మాజీ సర్పంచ్ కృష్ణ, రఘురాం రెడ్డి, సాయన్న, శ్రీనివాస్ గుప్తా, సుభాష్, చిన్న నారాయణ, యువజన నాయకులు మాజీ సర్పంచ్ మధుసూదన్, జాజుల నరసింహ, సాయి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టిఐతో ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన స్కూల్ బాగోతం




- ఫేక్ సర్టిఫికెట్లతో అనుమతులు పొంది దర్జాగా స్కూల్ నిర్వహిస్తున్న సీతా మెమోరియల్ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం
- సీతా మెమరీ స్కూల్ సెకండ్ బిల్డింగ్‌కి గ్రామపంచాయతీ నుంచి ఎటువంటి అనుమతులు లేవని తెలిసిన 2012 నుంచి ఇప్పటివరకు నోటీసులు ఇవ్వని చింతలపాలెం గ్రామపంచాయతీ కార్యాలయం
- అసలా భవనానికి అనుమతులు ఉన్నావా లేవా అని ఆరా తీయని విద్య శాఖ అధికారులు
- హడావుడిగా 2019లో చింతలపాలెం గత పాలకుల నుండి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ పొందిన స్కూల్ యాజమాన్యం
- ఆ సర్టిఫికెట్ కూడా వార్డు సభ్యుల తీర్మానం లేకుండా తీసుకోవడం గమనార్హం

హుజూర్‌నగర్, మేజర్‌న్యూస్ : సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలం సీత మెమోరియల్ స్కూల్ యాజమాన్యం నకిలీ ధ్రువపత్రాలతో ప్రభుత్వ అనుమతులు పొంది స్కూల్ నిర్వహిస్తున్న సంఘటన ఆర్.టి.ఐ ద్వారా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పూర్తి వివరాల్లోకెళితే వీరం రెడ్డి సంజీవరెడ్డి గత రెండు నెలల క్రితం సీత మెమోరియల్ స్కూల్ అనుమతుల గురించి సమాచార హక్కు రక్షణ చట్టం ద్వారా కోరడం జరిగింది. అయితే ప్రభుత్వపరంగా అనుమతులు పొందేందుకు చింతలపాలెం గ్రామ పంచాయతీ నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా బిల్డింగ్ కట్టి దాని కవర్ చేసుకునేందుకు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ తయారు చేయించారని ఆర్టిఐ ద్వారా వెలుగులోకి వచ్చింది. అంజనీ సిమెంట్ ద్వారా సీత మెమరీ స్కూల్ నిర్వహిస్తే ఉచిత విద్య అందించాల్సి వస్తుందని తెలుసుకున్న యాజమాన్యం వారు అప్పటివరకు అంజని సిమెంట్ ఫ్యాక్టరీ ఎండి వెంకట రాజు పేరుతో ఉన్న స్కూల్, ల్యాండ్ లీజుకి ఇస్తున్నట్టు ప్రస్తుతం ఉన్న ప్రిన్సిపాల్ థామస్ పేరు మీద లీజు డాక్యుమెంట్ తయారు చేయించడం అప్పటినుంచి ఇప్పటివరకు లీజ్ పేరు మీద ప్రిన్సిపాల్ థామస్ నడిపించడం జరుగుతూ వస్తున్నాయని అసలు ఆంజని సిమెంట్ పరిశ్రమకు సంబంధించిన స్కూల్ చుట్టుపక్క పరిసర ప్రాంతాల ప్రజలకు ఉచిత విద్య అందించాల్సింది పోయి అత్యధిక ఫీజులు వసూలు చేస్తూ చుట్టుపక్క గ్రామ విద్యార్థుల తల్లిదండ్రులను ఇబ్బంది గురి చేస్తుందని దానివల్ల వచ్చే రోగాలు మాకు లాభాలు ఫ్యాక్టరీ వాళ్ళు తీసుకుంటున్న గాని త్రాగటానికి నీరు కూడా ఇప్పించలేని పరిస్థితిలో ఉందని చింతలపాలెం మం డల ప్రజలు బాధపడుతున్నారు. ప్రతి సంవత్సరం విద్యాధికారులు స్కూల్ విజిట్ చేయాల్సి ఉంటుంది.స్కూల్ అనుమతి పత్రాలు,ల్యాండ్ డాకుమెం ట్స్‌ను, శానిటేషన్ సర్టిఫికెట్, బస్సుల ఫిట్నెస్ సర్టిఫికెట్ (ఆర్‌టిఓ) సౌండ్ సర్టిఫికెట్ ఇవన్నీ వెరిఫికేషన్ చేయాల్సి ఉంటుంది.ఆ అధికారులకి 2012 నుంచి ఆ బిల్డింగ్‌కి అనుమతి పత్రాలు ఉన్నాయా లేవా అని చెక్ చేయలేదంటేనే విచారణ ఎలా ఉందో అర్థమవుతుందని ప్రజలు వాపోతున్నారు.తక్షణమే అధికారులు యా క్షన్ తీసుకోవాల్సిందిగా ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున కోరుతున్నారు.

## కోతులారం గౌడ సంఘం అధ్యక్షులుగా కందుల ప్రభాకర్ గౌడ్



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కోతు లారం గ్రామ గౌడ సంఘం నూతన అధ్యక్షులుగా కందుల ప్రభాకర్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం కోతులారం గ్రామంలో గౌడ సంఘం కార్యవర్గ సభ్యుల సమావేశం శివాలయాం గుడి అవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన గౌడ సంఘం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. గౌరవ అధ్యక్షులు కందుల నరసింహ గౌడ్, ప్రధాన కార్యదర్శి జాజుల రమాకాంత్ గౌడ్ కోశా ధికారిగా బత్తుల రవి గౌడ్ ఉపాధ్యక్షులుగా కందుల బాలరాజు గౌడ్ జాయింట్ సెక్రటరీగా కందుల కృష్ణా గౌడ్ గౌరవ సలహాదారులు గుండు రవి గౌడ్ కార్యవర్గ సభ్యులు గుర్జ హరికృష్ణ గౌడ్, వీరమల్ల రాజు గౌడ్, కందుల అనిల్ గౌడ్, బత్తుల వెంకటేష్ గౌడ్ తదితరులను ఎన్నుకున్నారు.

## జూన్ 1న సురేంద్రపురిలో పంచముఖ హనుమాన్ జయంతి ఉత్సవాలు

- భక్తుల సమక్షంలో కుందా సత్యనారాయణ విగ్రహావిష్కరణ
- సురేంద్రపురి 21వ వార్షికోత్సవాలు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని సురేంద్రపురిలో శుక్రవారం మీడియా సమావేశంలో ఆలయ మేనేజర్ నరసింహారావు మాట్లాడుతూ ఆలయ చైర్‌పర్సన్ కుందా ప్రతిభ, కంచి కామకోటి పీఠం ధర్మాధికారి జయశంకర్ బాలగోపాల్ ఆధ్వర్యంలో జూన్1న హనుమాన్ జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారని ఉదయం 5:30 నుండి పూజా కార్యక్రమాలు జరుగుతాయని, 11:30 కి సువర్చల పంచముఖ హనుమాన్ కళ్యాణం, హనుమాన్ మాల విరమణ, జరుగుతాయని తెలిపారు, మధ్యాహ్నం 12 గంటల నుండి మూడు గంటల వరకు అన్న ప్రసాద కార్యక్రమం ఉంటుందని, తెలిపారు. సాయంత్రం భక్తుల సమక్షంలో సురేంద్రపురి సృష్టికర్త కుందా సత్యనారాయణ విగ్రహావిష్కరణ ఉంటుందని, సాయంత్రం శ్రీ సువర్చలా పంచముఖ హనుమాన్ స్వామివారి ఊరేగింపు లో సాంస్కృతిక కార్యక్రమాలు, గుస్సాడి నృత్యం, కోలాట భజనలు బాణాసంచా వెలుగులలో స్వామి వారి ఊరేగింపు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ నరసింహారావు, ఆలయ ప్రధాన అర్చకులు శ్రావణ్ కుమార్ చార్యులు, మృత్యుంజయ తదితరులు పాల్గొన్నారు.

## ఫెర్టిలైజర్ షాప్ డీలర్లు ప్రభుత్వ నిబంధన ప్రకారమే విత్తన ప్యాకెట్లను రైతులకు విక్రయించాలి

- వ్యవసాయ అధికారి సుదగాని శ్రీనివాస్ గౌడ్
- మండల కేంద్రంలోని ఫెర్టిలైజర్ షాప్‌లలో విస్తృత తనిఖీలు



మునుగోడు, మేజర్‌న్యూస్ : ఫెర్టిలైజర్ షాప్ డీలర్లు ప్రభుత్వ నిబంధన ప్రకారమే పత్తి విత్తన ప్యాకెట్లను రైతులకు విక్రయించాలి అని వ్యవసాయ అధికారి సుదగాని శ్రీనివాస్ గౌడ్ ఫెర్టిలైజర్ షాపు యజమానులను కోరారు. శనివారం తమండలంలో గల వివిధ ఫెర్టిలైజర్ షాప్ విత్తన దుకాణాలను విస్తృత తనిఖీ చేసినారు. ప్రతి డీలర్లు ఎమ్మార్పీ రేటుకే విత్తన ప్యాకెట్లను రైతులకు విక్రయించాలని సూచించారు.కంపెనీ ఇన్వాయిసులను, బిల్లులను ఎప్పటికప్పుడు సరిచూసుకోవాలని కోరారు. ప్రతి రైతుకు బిల్లుపై సంతకం తీసుకొని అట్టి బిల్లును రైతుకు ఇవ్వాలని డీలర్లను ఆదేశించినారు. ప్రతి డీలర్ షాపు ముంది యజమానులు బ్యానర్‌లను రైతులకు అర్థం అయ్యే విధంగా ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు గ్రామ గ్రామాలలో వ్యవసాయ విస్తరణ అధికారులు, వ్యవసాయ అధికారులు, పత్తి విత్తనాలు కొనుగోలు పై రైతులకు అవగాహన కార్యక్రమాలు సదస్సులు ఏర్పాటు చేయడం జరుగుతుంది అన్నారు. అనంతరం కల్వలపల్లి, ఉకొండి, రత్తిపల్లి, చోల్లేడు, చీకటి మామిడి, కల్వకుంట్ల గ్రామాలలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించి పలు సూచనలు చేసినారు.

## యాదాద్రి ఆలయంలో ఆంధ్రప్రదేశ్ మాజీమంత్రులు పూజలు

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించుకుని, ఆలయంలో ఆండాళ్ అమ్మవారి ఉంజల్ సేవా, మహెూత్సవం, స్వామి వారి జోడు సేవల్లో పాల్గొన్న ఏపీ మాజీ మంత్రి రోజా, అంతకుముందు ఏపీ మాజీమంత్రి పిన్నెపి విశ్వరూప్ కుటుంబ సమేతంగా యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

